పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# అన్నంరెడ్డి వాణి మరణం పార్టీకి తీరనిలోటు

## సంతాపం తెలిపిన తూర్పు నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 30:**టిడిపి సీనియర్ మహిళా నాయకురాలు,విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా మాజీ అధ్యక్షురాలు,ఉడా మాజీ డైరెక్టర్ అన్నంరెడ్డి వాణి శనివారం మరణించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పార్టీ నాయకుల విజయాలకు వెన్నుండి నడిపించి అనేక పార్టీ కార్యక్రమాలను నిర్వహించి. తెలుగుదేశం పార్టీలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన వారిలో ఆమె ఒకరు.వారి మరణం పార్టీకి తీరనిలోటు అని తూర్పు నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు మృతికి సంతాపం తెలియజేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పేద విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం

# 10,429 దోమతెరల పంపిణీ






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, ఆగస్టు 30 :**
జిల్లాలోని పేద విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా రక్షణ కల్పించేందుకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చొరవతో 10,429 దోమ తెరలను పంపిణీ చేశారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ పరిశ్రమల ప్రతి నిధులు, జిల్లా అధికారులు పాల్గొనగా విద్యా ర్థులకు ఈ దోమతెరలు అందజేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, "మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా విద్యార్థులు తప్పనిస రిగా దోమతెరలను సక్రమంగా వినియోగించు కోవాలి. కష్టపడి చదివి రాబోయే రోజుల్లో మరిం త మందికి సహాయం చేసే స్థాయికి ఎదగాలి" అని సూచించారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వరుసగా రెండో సంవత్సరం జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, కెజిబివి పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఈ పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల క్రింద పరిశ్రమలు అందించిన దోమతెరల విభజన ఇలా ఉంది:
50 వెనుకబడిన తరగతి సంక్షేమ వసతి గృహా లకు 2400,30 సాంఘిక సంక్షేమ వసతి గృహా లకు 2122,5 మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వసతి గృహాలకు 1075,19 గిరిజన సంక్షేమ వసతి గృహాలకు1220,8 సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలకు 1712 ,20 కస్తూ ర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు 1700
4 ఆశ్రమ పాఠశాలలకు 200,వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, విద్యార్థు లు దోమతెరలను తప్పనిసరిగా వినియోగించే లా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి జి.రామారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రసాద్, సాంఘిక సంక్షేమ అధికారి రామానందం, పరిశ్రమల ప్రతినిధులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన ఉపాధ్యాయురాలుకు ఘన సన్మానం

## ముంచంగిపుట్టు విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 30.**మండలంలో గల పెదగూడ స్కూల్ కాంప్లెక్స్ పరిధి, తోటపుట్టు ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేసిన ఎం అనిత దంపతులకు మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి ప్రధానోపాధ్యాయులు నారాయణ, పాఠశాల సిబ్బంది దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శనివారం విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. సుజనకోట పంచాయతీ తోటపుట్టు ఎంపీపీ పాఠశాలలో ఎంటిఎస్ ఉపాధ్యాయురాలు అనిత విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసిందని కొనియాడారు. విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి విద్య అందించారని, ఎంటిఎస్ ఉపాధ్యాయునిగా విధుల్లో చేరి మండలంలో వివిధ పాఠశాలలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్నారని ఆయన అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి పదవి విరమణ చేయక తప్పదని అన్నారు. పదవి విరమణ పొంది కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని విద్యాశాఖ అధికారి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే గోపాలరావు, గోవింద్, త్రినాధం, కామేశ్వరరావు, స్కూల్ కాంప్లెక్స్ పరిధి పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీలు అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరకులో స్త్రీ శక్తి' కార్యక్రమానికి

# పోటెత్తిన మహిళలు



### భారీ సంఖ్యలో హాజరై కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపిన నారీమణులు

### మహిళల ఆదాయాన్ని పెంచింది చంద్రబాబే

**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 30.** స్త్రీ శక్తి కార్యక్రమంలో టిడిపి అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర

తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపిఎస్ఆర్టిసి విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో అరకులో నిర్వహించిన స్త్రీ శక్తి కార్యక్రమానికి మహిళలు పోటెత్తారు. అనుకోని రీతిలో భారీ సంఖ్యలో హాజరై కూటమి ప్రభుత్వ విధానాలకు మద్దతు తెలిపారు. చంద్రబాబు అంటూ జై కొట్టారు. భారీ వర్షాలు ఉన్న వాటిని లెక్కచేయకుండా మరి స్త్రీ శక్తి కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై వారి మద్దతును తెలపడం విశేషం. అరకు వేలి మండలం పద్మాపురం పంచాయతీ వి రిసార్ట్స్ లో దొన్ను దొర ఆధ్వర్యంలో శనివారం స్త్రీ శక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల నుంచి భారీ సంఖ్యలో మహిళల హాజరయ్యారు. 6 వేలకు పైబడి మహిళలు ఈ కార్యక్రమానికి హాజరవ్వడం విశేషం. కూటమి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందుతున్న మహిళలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా హాజరై చంద్రబాబు ప్రభుత్వానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దొన్ను దొర మాట్లాడుతూ ఆడబిడ్డలను అక్కా చెల్లెమ్మలను సామాజికంగా ఆర్థికంగా పైకి తీసుకొచ్చి వారి కాళ్లపై వాళ్లు సొంతంగా వ్యాపారాలు చేసుకుని ఎదగాలన్నదే తెలుగుదేశం పార్టీ విధానమని తెలిపారు. మహిళల ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేసింది చంద్రబాబు మాత్రమేనని తెలిపారు. నాడు డ్వాక్రా సంఘాలను, నేడు సంక్షేమ పథకాలతో వారి ఆర్థిక అభివృద్ధి కి కృషి చేస్తున్నది ఆయనేనని మరోసారి ఆయన పేర్కొన్నారు.

మహిళా సాధికారత, స్వావలబన దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించిన నా తెలుగు కుటుంబంలో భాగమైన స్త్రీ శక్తి విధానాన్ని సూపర్ సిక్స్ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలు, యువత, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఆగస్టు 15 నుంచి ఉచిత ప్రయాణాన్ని కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళ అభ్యున్నతి కోసం ఎన్నికల్లో జిల్లాకే పరిమితం చేసిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా తిరిగేందుకు చంద్రబాబు నాయుడు అవకాశం కల్పించారన్నారు. దీనికోసం ప్రభుత్వం ఏడాదికి రూ. 1942 కోట్లు భరిస్తుందని తెలిపారు. ఈ స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రతి కుటుంబంలో ప్రయాణ చార్జీల రూపంలో నెలకు 1000 నుంచి 1500 వరకు ఆదా అవుతుందని తెలిపారు. మహిళలకు అన్నగా చంద్రన్న

మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి సూపర్ సిక్స్ పథకాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారన్నారు. బాలికల విద్యకు ఎంతో ప్రోత్సాహంగా నిలిచిన పథకం తల్లికి వందనం పేదరికంలో ఉన్న కుటుంబాలు బాలికల్లో ఉన్నతంగా చదివించాలని ఆలోచన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేశారన్నారు. దీపం పథకంతో మహిళల వంటింటి కష్టాలను తీర్చింది చంద్రబాబు నాయుడు తెలిపారు. %ూ%4కు అనుసంధానం చేసిన ఆడబిడ్డ నిధి పథకంతో పేద కుటుంబాల్లో ఉన్న మహిళలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని అలాగే సొంతంగా వ్యాపారాలు ఉపాధికి వెసులుబాటు కల్పించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకున్నారని చెప్పారు. స్త్రీ నిధి రుణాలను మూడున్నర లక్షల నుంచి 5 లక్షలకు వడ్డీ రాయితీని మూడు లక్షల నుంచి పది లక్షలకు పెంచారని దొన్ను దొర పేర్కొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎమ్మెస్ ఎం ఈ.పార్కులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అంగన్వాడీ కార్యకర్తలకు ప్రతినెల ఒకటే తేదీనే జీతాలు అందజేస్తుందన్నారు. గ్రామైక్య మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 3 లక్షల నుంచి 20 లక్షల వరకు రుణాలు అందజేస్తుందని అందులో పది లక్షల వరకు వడ్డీ రైతు కనిపిస్తుందన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఐదు లక్షల నుంచి పది లక్షల పెంచామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ 6 మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధి వినాయకుని దీపారాధన



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 30:** శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రుల్లో భాగంగా12 వ వార్డు సుందరయ్యనగర్ లో శ్రీ వరసిద్ధి వినాయక ఎల్లో బాయ్స్ ఆధ్వర్యంలో దీపారాధన కార్యక్రమం యడ్ల సత్యనారాయణ ఆర్థిక సహాయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలందరూ పాల్గొనడం జరిగింది. నేడు ఆదివారం శ్రీ లక్ష్మీ గణపతి హోమం పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గ్రామ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు.తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాయి వివేక్,కార్తీక్, వాసు,సాయి,సూర్య,దినేష్, మోహన్,శ్రీమహాలక్ష్మిరేవతి, పూజ,రోజా,గాయత్రి,పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# ములగాడలో వినాయక ఏకాదశి మహోత్స వాలకు



కోరమండల్ యాజమాన్యం ప్రత్యేక శోభ



**ములగాడ, పెన్ పవర్, ఆగస్టు 30 :**జీవీఎంసీ పరిధి 58 వ వార్డు ములగాడ గ్రామం లో శుక్రవారం సాయంత్రం జరిగిన శ్రీ వరసిద్ధి వినాయక ఏకాదశి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ మహోత్స వాల్లో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ యాజమాన్యం ప్రత్యేకంగా పాల్గొని మహోత్స వాలకు మరింత శోభను చేకూర్చింది.యూనిట్ హెడ్ సి.హెచ్. శ్రీనివాసరావు, హెచ్.ఆర్. హెడ్ కె.వి.వి.వై.ఎస్. నారాయణ, జి.ఎం.ఆర్. శ్రీనివా సరావు స్వామివారికి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథుడి ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా కోరమం డల్ యాజమాన్యం గ్రామ ప్రజలు, యువత శ్రద్ధతో చేసిన వినాయ కుని అలంకరణను అభి నందించింది. ఈ కార్యక్రమంలో జాషువా ఎస్సీ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి, సభ్యు లు, పొదుపు సంఘం మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు మీడియా సమావేశం

- స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సీఎం చంద్రబాబు కృషి
- ప్లాంట్ లో 50శాతం ఉద్యోగాలు స్థానికులకే కేటాయించాలి
- ఎప్పటి నుంచో పని చేస్తున్న నిర్వాసితులను తొలిగించడకుండా కొనసాగించాలి
- కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్‌పై ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ హామీ






**గాజువాక: పెన్ పవర్, ఆగస్టు 30**
విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ అన్నారు.గాజువాక టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ. స్టీల్ ప్లాంట్‌లో 50 శాతం ఉపాధి ఉక్కు నిర్వాసితులకు కాంట్రాక్టు కార్మికులుగా కల్పించాల్సిదేనని స్పష్టం చేశారు. సింగిల్ విండో పద్ధతిలో ఏ కాంట్రాక్టర్ అయినా సరే, పాత కాంట్రాక్టు కార్మికులను తప్పనిసరిగా కొనసాగించాలనే నిబంధన పాటించాలని ఆయన హెచ్చరించారు.స్టీల్ ప్లాంట్ ప్రక్షాళనలో భాగంగా యాజమాన్యం చేపడుతున్న సింగిల్ విండో కాంట్రాక్టర్ విధానానికి ప్రభుత్వం వ్యతిరేకత కాదని స్పష్టం చేశారు. గతంలో కొంతమంది కాంట్రాక్టర్లు, అధికారులు, కార్మిక నేతల కుమ్మక్కుతో లేని 2 వేల మంది కాంట్రాక్టు కార్మికుల పేర్లను చూపించి జీతాలు దోచుకున్నారని, బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత ఈ అవకతవకలు బయటపడ్డాయని తెలిపారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పుడు పేర్లను తొలగించడం జరిగిందన్నారు. స్టీల్ ప్లాంట్‌లో నిర్వాసితులు చాలాకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఉపాధి భరోసా పొందేంత వరకు కాంట్రాక్టు విధానంలో ఉపాధి కల్పించాల్సిందేనని పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 1998లో స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా తెలుగుదేశం పార్టీ కృషి చేసింది..అలాగే 2025లో ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కృషి చేస్తుందని తెలియజేశారు.. గతంలో వెయ్యిమంది కాంట్రాక్టులు ఉండేవారు అని, ప్లాంట్ పై ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రస్తుతం 42 విభాగాలకు 42 కాంట్రాక్టర్లు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకొంటున్నారని అన్నారు.. దీనిని ప్రైవేటీకరణగా చిత్రీకరించడం తప్పుడు ప్రచారం మాత్రమేనని అన్నారు. గుత్తేదారులు ఈ అంశాన్ని గుర్తుంచుకొని సింగిల్ విండో పద్ధతిలో నిర్వాసితులు, సీనియర్ కాంట్రాక్టు కార్మికులను కొనసాగించాల్సిందేనని గట్టిగా హెచ్చరించారు. ఈ సమావేశంలో కూటమి కార్పొరేటర్లు , స్టీల్ ప్లాంట్ నాయకులు పాల్గొన్నారు.

## రాజ్మా విత్తనాల పంపిణీలో గ్రామ కమిటీ,పేసా కమిటీ వారికి భాగస్వామ్యం కల్పించాలి

- టిడిపి మండల అధ్యక్షుడు పొత్తురు కొండలరావు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 30**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో రైతులకు పంపిణీ చేసే రాజ్మా విత్తనాల పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులకు, గ్రామ కమిటీ పేసా కమిటీ సభ్యులకు భాగస్వామ్యం కల్పించాలని గూడెం కొత్తవీధి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొత్తురు కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మండల వ్యవసాయ అధికారి సూచనల మేరకు సెప్టెంబర్ రెండవ తేదీ నుండి అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద రైతులకు రాజ్మా చిక్కుళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు గ్రామ కమిటీ పేసా కమిటీ నాయకుల భాగస్వామ్యంతో స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. రాజ్మా చిక్కుళ్లను కేవలం వ్యవసాయం చేసే వారికి మాత్రమే పంపిణీ చేయాలని, అమ్ముకునే వారికి ఇవ్వరాదని తెలిపారు. రాజ్మా చిక్కుళు ళ పంపిణీ ఇప్పటికే ఆలస్యమైందని, అధిక వర్షాల కారణంగా పంపిణీ చేయలేకపోయారని కావున రెండో తేదీ నుండి పంపిణీ చేసే విత్తనాలను రైతులు తీసుకొని సకాలంలో విత్తనాలను చల్లుకోవాలని సూచించారు.

## రాజ్మా విత్తనాల పంపిణీలో పేసా కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 30:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో రైతులకు రాజ్మా చిక్కుళ్ళ పంపిణీ కార్యక్రమంలో ప్రజల చేతనే ఎన్నుకోబడ్డ పేసా కమిటీ సభ్యులకు అలాగే కూటమి నాయకులకు అధికారులు భాగస్వామ్యం కల్పించాలని గూడెం కొత్త వీధి పేసా కమిటీ కార్యదర్శి, జనసేన పార్టీ నాయకులు గబులంగి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో ఐదవ షెడ్యూల్ ఏరియాలో పేసా కమిటీ సభ్యులకు కూడా భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

# శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన

**గాజువాక: పెన్ పవర్, ఆగస్టు 30**
గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల సత్యనారాయణ ఆలయ చైర్మన్ దొడ్డి రమణ సంతోషి కుమారి నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు చేసి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఆలయ ప్రధాను అర్చకులు చామర్తి శ్రీనివాస ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకములు నిర్వహించారు. పులి జ్యోతి వారి బృందం విష్ణు సహస్రనామాలు పారాయణం జరిపించారు.ఇటీవల కురిసిన వర్షాలకు ఆలయ రిటైనింగ్ వాల్ , వంటశాల, స్వామి వారి దేవ ధూప నైవేద్యాలశాల, భోజనశాలకూలిపోవడం జరిగినది. పునర్నిర్మాణము కొరకు విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది .ఈకార్యక్రమంలో పైడితల్లి, భవాని కాంతమ్మ, రమ , కల, కుమారి, పద్మ,సావిత్రమ్మ, లక్ష్మమ్మ,చాముండేశ్వరి, అనిత, సంతోష్ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.



## పేదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దోమల నివారణ కార్యక్రమం






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 30:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి)లో దోమల నివారణ కార్యక్రమం భాగంగా, గంబుసియా చేపలను విడుదల చేసేందుకు వైద్యాధికారిణి పృథ్వీష్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక చెరువులో చేపలు విడిచివేయడం జరిగింది.ఈ చర్య ద్వారా గ్రామంలో మలేరియా, డెంగ్యూ మరియు ఇతర దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణకు ముఖ్యమైన కృషి చేయబడింది.అదేవిధంగా, సీలేరు సబ్ యూనిట్ పరిధిలో రెండో రౌండ్ "ఏ సీఎం ఇండోర్ రష్ డ్యూయల్ స్ప్రే" కార్యక్రమాన్ని 131 గ్రామాలలో విజయవంతంగా పూర్తి చేయడమైనది. ఈ కార్యక్రమం ద్వారా దోమల మందులు వీటి పట్ల నివారణ చర్యలను మరింత సమర్థంగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ పోతురాజు, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ శ్రావణి, సంధ్య స్థానిక పిహెచ్ సి హెల్త్ విజిటర్, హెల్త్ అసిస్టెంట్, సూపరియల్ ఫీల్డ్ వర్కర్ మరియు వైద్యఆరోగ్య సిబ్బంది మొత్తం ఒకే లక్ష్యంగా దోమల నివారణ కృషిలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం పేదవలస గ్రామంలోని ప్రజల ఆరోగ్యం పరిరక్షణకు, దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణకు ఒక మంచి ప్రణాళికగా నిలుస్తోంది.

## గూడెం కొత్తవీధి మండలంలో ఐసిడిఎస్ పిడి ఝాన్సీ భాయ్ సందర్శన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 30:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో శనివారం సిడిపిఓ కార్యాలయాన్ని ఐసిడిఎస్ పిడి ఝాన్సీ భాయ్ సందర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు మాజీ మండల కార్యదర్శి గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జి బాబు, సిఐటియు మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ అంగన్వాడీల సమస్యలను పిడికి వివరించారు. ప్రధానంగా, అంగన్వాడీ కేంద్రాలకు సిగ్నల్ సమస్యలు, రోడ్ల బంధం, మరమ్మతులకు గురైన అంగన్వాడీ బిల్డింగులు, ఇతర మౌలిక సదుపాయాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమస్యలను సానుకూలంగా తీసుకున్న పీడీ ఝాన్సీ, "ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా నా దగ్గర సంప్రదించవచ్చు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల అంగన్వాడి అధ్యక్షులు ఎల్. సత్యవతి, కార్యదర్శి సోమేల అప్పలనర్స, కోశాధికారి గొర్లె వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## గూడెం కొత్తవీధి మండలంలో ఐసిడిఎస్ పిడి ఝాన్సీ భాయ్ సందర్శన





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 30:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో శనివారం సిడిపిఓ కార్యాలయాన్ని ఐసిడిఎస్ పిడి ఝాన్సీ భాయ్ సందర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు మాజీ మండల కార్యదర్శి గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జి బాబు, సిఐటియు మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ అంగన్వాడీల సమస్యలను పిడికి వివరించారు. ప్రధానంగా, అంగన్వాడీ కేంద్రాలకు సిగ్నల్ సమస్యలు, రోడ్ల బంధం, మరమ్మతులకు గురైన అంగన్వాడీ బిల్డింగులు, ఇతర మౌలిక సదుపాయాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమస్యలను సానుకూలంగా తీసుకున్న పీడీ ఝాన్సీ, "ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా నా దగ్గర సంప్రదించవచ్చు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల అంగన్వాడి అధ్యక్షులు ఎల్. సత్యవతి, కార్యదర్శి సోమేల అప్పలనర్స, కోశాధికారి గొర్లె వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ అనుమతులు లేకుండా వ్యవసాయ పొలాల్లో నిర్మాణాలు ఎలా.





**పాడేరు,పెన్ పవర్,అగస్ట్ 30:**వ్యవసాయం చేసుకునే భూమిలో నిర్మానాలు జరపాలంటే సబ్ కలెక్టర్ అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని, సబ్ కలెక్టర్ అనుమతి లేకుండా, ల్యాండ్ కనవర్శన్ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా పలుచోట్ల వ్యవసాయ భూమిలో నిర్మాణాలు జోరుగా జరిగాయని, ఇప్పటికీ జరుగుతున్నాయని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్ స్పష్టం చేశారు.
అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంగా ఏర్పడ్డాక లే ఔట్లు, భవన నిర్మాణ అనుమతులపై పంచాయతీ కార్యదర్శులు, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఇటీవల టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగం, పంచాయతీ రాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ మీడియాతో మాట్లాడుతూ గ్రామ కంఠం భూమిలో ఎన్ని అంతస్తులు, రెవిన్యూ భూమిలో ఎన్ని అంతస్థులు వరకూ నిర్మానాలు జరుపవచ్చు అనే వివరాలు వెల్లడించారు. జిల్లా ఏర్పడిన తర్వాత వ్యవసాయ పొలాల్లో నిర్మాణాలకు తప్పనిసరిగా సంబంధిత అధికారులతో అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు నిబంధనలు అధిక్రమిస్తే కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు.

# మౌళిక వసతుల కల్పన వేగవంతం చేయాలి





- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్
- మౌళిక వసతుల కల్పన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు.

**పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 30:** బుధవారం జిల్లా కలెక్టర్ తన పర్యటనలో భాగంగా పాడేరు లో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల సందర్శించారు. నేటికీ చేపట్టిన పనులపురోగతి పై ఆరా తీశారు. లెక్చరర్ గ్యాలరీస్ పరిశీలించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎనాటిమీ డిసెక్షన్ హాల్లో కడావర్స్ మరియు వాటి డిసెక్షన్ గురించి డాక్టర్ లక్ష్మీకుమారి గారిని అడిగి తెలుసుకున్నారు, బయో కెమిస్ట్రీ ఫిజియాలజీ ల్యాబ్స్ ని ఇన్స్పెక్ట్ చేశారు. పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. లైబ్రరీ విజిట్ చేసి ఈ లైబ్రరీ త్వరగా స్టూడెంట్స్ కి అందుబాటులో ఉంచాలన్నారు. సీనియర్ రెసిడెన్స్ క్వార్టర్స్, గర్ల్స్ హాస్టల్,బాయ్స్ హాస్టల్ ని ఇన్స్పెక్ట్ చేశారు, స్టూడెంట్స్ కి బాస్కెట్బాల్ వాలీబాల్, షటిల్ కోర్ట్ త్వరగా అందుబాటులో ఉంచాలని ఏపీ ఎంఎస్ఐడిసి, ఈఈ ఎన్.సి.సి కాంట్రాక్టర్స్ కి సూచనలు ఇచ్చారు, సిసి కెమెరాలు, స్ట్రీట్ లైట్స్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. క్యాంపస్లో సేఫ్టీ ఇంపార్టెంట్ అని సూచనలు ఇచ్చారు, స్టూడెంట్స్ కోసం గ్రౌండ్, ఆడిటోరియం ఫెసిలిటీ ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ హేమలత దేవి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ కుమారి, ఏపీ ఎంఎస్ ఐడీసీ ఈ.ఈ అచ్చం నాయుడు, డిఈఏఈ, ఎన్ సిసి, ఏజిఎం మధుబాబు తదితరులు ఉన్నారు.

## 66వార్డు వార్డులో స్మార్ట్ కార్డులు పంపిణీ



**గాజువాక:పెన్ పవర్,ఆగస్టు 30**
జివియంసి 66 వార్డు పరిధి లో ఉన్న చౌక ధరల దుకాణం నెంబర్ లు 599,299,301 డిపో పరిధిలో ఈ కూటమి ప్రభుత్వం సుపరిపాలన లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అవినీతి లేని పాలన, పేద ప్రజల పక్షాన, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, పరిపాలనలో భాగంగా స్మార్ట్ కార్డ్ నీ ప్రవేశపెట్టింది, 66వ వార్డులో ఈ డిపోలో డీలరు, సుజాత, లతా, సంతోష్, వీఆర్వో సమక్షంలో లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందించారు., స్మార్ట్ కార్డ్ విషయంలో ప్రజల్లో మంచి స్పందన ప్రజల్నించి ఈ కూటమి ప్రభుత్వం ఈ రకంగా అభివృద్ధి సంక్షేమం ఎల్లవేళల మాకు అందించాలని కోరుకుంటున్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, గోమాడా వాసు, జయలత, సరోజినీ, హాఫిజ్, మహమ్మద్ భాష, లక్ష్మణరావు, తదితర వార్డు సీనియర్ నాయకులు పాల్గొంటూ ప్రతి డిపోకు వెళ్తూ కార్డ్ డిస్ట్రిబ్యూషన్ లో పాల్గొన్నారు.

## బాక్సింగ్ లో బంగారు పథకం సాధించిన దీపికను అభినందించిన రాష్ట్ర అధ్యక్షుడు :పల్లా



**గాజువాక : పెన్ పవర్ , ఆగస్టు 30:**తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు అమరావతి ఛాంపియన్స్ 2025 లో బంగారు పతకం సాధించిన 87వ వార్డు ప్రాంతానికి చెందిన కణితి కనక దీపికను రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం జగన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తండ్రి వెంకట రామారావు, తల్లి భవాని,కణితి ఈశ్వరరావు, గణేష్,ఆనంద్, శంకరరావు,అప్పారావు, సూరిబాబు, కొండమ్మ,రావణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ గణేష్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన



**గాజువాక:పెన్ పవర్, ఆగస్టు 30 :**శ్రీ వరసిద్ధి వినాయక పూజ మహోత్సవం లో భాగంగా పైడిమాంబకోలనిలో లిటిల్ గణేశ్ యూత్ అధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం 73వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సింగూరు అనంత్ స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి ప్రారంభించారు. ఆడుతూ దేవ దేవుడు ఆ లొంబోధర ఆశీసులు భక్తులు పై ఉండాలి అని రాష్ట్ర ప్రభుత్వం భక్తులను దృష్టిలో పెట్టుకుని అనుమతులు అన్ని ఉచితంగా ఇవ్వడం హర్షణీయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ బొట్టా సత్తిబాబు ,ఉరుకుటి ముత్యాలమ్మ లిటిల్ గణేష్ యూత్ సభ్యులు పల్లా సందీప్, నక్క మోహన్, కృష్ణ పల్లా ,దిలీప్ నమ్మి, చందు పల్లా నవీన్ ,తరుణ్ ,చరణ్ మరియు మహిళలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించి ఆశీర్వాదాలు పొందారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు

**పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 30:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు పొడిగిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల శుక్రవారం ఆదేశాలు జారీ చేశారని, ప్రస్తుతం ఆగస్టు 31 వరకు అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు, 1 సెప్టెంబర్, 2025 నుండి 30 నవంబర్, 2025 వరకు లేదా నూతన అక్రిడేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు అమలులో ఉంటాయని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారని జిల్లా కలెక్టర్ మరియు డి ఎం ఏ సి చైర్మన్ జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..

జిల్లాలో అక్రిడేషన్ సౌకర్యం కలిగి ఉన్న సంబంధిత యాజమాన్యాలు వారి సంస్థ పని చేస్తూ ప్రస్తుతం కొనసాగుతున్న వారి జాబితాను జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేసి పొడిగింపు స్టిక్కర్లు పొందగలరని కోరడమైనది.

## పారదర్శకంగా బార్ల కేటాయింపు 67 మందికి అదృష్టం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 30** :ఆంధ్రప్రదేశ్ నూతన బార్ పాలసీ%–%2025–28 నిబంధనల మేరకు జిల్లాలో బార్ల కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా జరిగింది. వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో శనివారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆశావహుల సమక్షంలో లాటరీ తీసి బార్లను కేటాయించారు. జీవీఎంసీ పరిధిలో రిజర్వ్ 10, ఓపెన్ 121తో కలిపి మొత్తం 131 బార్లకు గాను 263 దరఖాస్తులు వచ్చాయి. వాటిని పరిశీలించిన అనంతరం లాటరీ ద్వారా గీత కులాల అభ్యర్థులకు 10, జనరల్ కేటగిరీ అభ్యర్థులకు 57 బార్లను కేటాయించారు. మొత్తంగా 67 మందికి బార్లు లభించాయి. లాటరీ ప్రక్రియలో ఎక్సైజ్ డీసీ రామచంద్రమూర్తి, సూపరింటెండెంట్ ఆర్. ప్రసాద్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాజశేఖర్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

నూతన బార్ పాలసీకి అనుగుణంగా లాటరీని అత్యంత పారదర్శకంగా నిర్వహించామని జేసీ మయూర్ అశోక్ తెలిపారు. రిజర్వ్లో 10, ఓపెన్ కేటగిరీలో 121తో కలిపి మొత్తం 131 బార్లు ఉండగా, 263 దరఖాస్తులను పరిశీలించామని చెప్పారు. వీటిలో 67 బార్ల కేటాయింపు పూర్తయిందని, మిగిలిన బార్ల విషయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## టీమిండియా మేనేజర్గా ప్రశాంత్ నియామకంపై పవన్ కళ్యాణ్ అభినందనలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 30. :**దుబాయ్, అబూదాబిలలో సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్ టీ20 క్రికెట్ పోటీలకు టీమిండియా మేనేజర్గా నియమితు లైన పి.వి.ఆర్. ప్రశాంత్ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. భీమవరం ఎమ్మెల్యే (జనసేన), పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కుమారుడైన ప్రశాంత్, శనివారం విశాఖపట్నంలో పవన్ కళ్యాణ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలుగు వ్యక్తి ఇలాంటి అరుదైన గౌరవాన్ని పొందడం పట్ల పవన్ కళ్యాణ్ ఆనం దం వ్యక్తం చేశారు. భవిష్యత్లో ప్రశాంత్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర క్రికెట్ సంఘం ఏ.సీ.ఏ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన ప్రశాంత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అల్లుడు. గతంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ క్రికెట్ రంగంలో గుర్తింపు పొందారు.

## అంకితభావంతో ఉత్తమ సేవలందించిన పి.ఆర్. ఓ రాములు

**పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 30:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా అంతకిత భావంతో డివిజనల్ పౌర సంబంధాల అధికారి, సహాయ ప్రాజెక్టు అధికారిగా రాములు ఉత్తమ సేవలను అందించారని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ దినేష్ కుమార్ అన్నారు. రాములు సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. శనివారం డివిజనల్ పి ఆర్ ఓ పి. రామలు పదవి విరమణ సందర్భంగా డివిజనల్ పి ఆర్ ఓ రాములును డ్రైవర్ కన్నబాబును కలెక్టర్ చాంబర్ లో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రచార కార్య క్రమాలు, సమావేశాలు, ప్రెస్ మీట్లు ఏర్పాటు, మీడియా సమన్వయంలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. అధికారులు చెప్పిన పనులను సకాలంలో నెరవేర్చేవారని అన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బి. ఎం. సింగ్ మాట్లాడుతూ 1995 లో పబ్లిసిటీ అసిస్టెంటుగా ఉద్యోగంలో చేరి డివిసల్ అధికారిగా రిటైరపుతున్నారని అన్నారు. సమాచార శాఖ లో ప్రభుత్వ ఉద్యోగం పొందిన దగ్గర నుండి పదవీ విరమణ పరుకు విధుల్లో చురుకైన పాత్ర పోషించారని క్రమ శిక్షణ, సమయపాలనతో పనిచేసారని అన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పాడేరు ఐటిడి ఏ లో పి ఆర్ ఓ గా బాధ్యతలు నిర్వహించారని అన్నారు. 30 సంవత్సరాలు సేవలందించి ఐటిడి ఏ పి ఓలు, జిల్లా కలెక్టర్ల నుండి మన్ననలు పొందారని అన్నారు. అనంతర సమాచార శాఖ సిబ్బంది జ్ఞాపికను అందజేసి సన్మానించారు.

ఎ సమాచార శాఖలో సేవలందిస్తున్న మరొక ఉద్యోగి డ్రైవర్ ఎ. కన్నబాబు పదవీ విరమణ పొందారు. సమాచార శాఖ ఉద్యోగులు, సబ్బింది సన్మానించారు. 39 సంత్సరాలు సమాచార శాఖలో విధులు నిర్వహించారని పలువురు కొనియాడారు.

ఈ సందర్భంగా డివిసల్ పి ఆర్ ఓ, పి రామలు మాట్లాడుతూ అధికారులు, ప్రాత్రికేయులు సహకారంతో విజయవంతంగా విధులు నిర్వహించానని అన్నారు. 30 ఏళ్లు సహకారం అందించిన అధికారులకు, పాత్రికేయులకు కార్యలయం సిబ్బందికి ధన్యవాదాలు తెలియ జేసారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు పి.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ కె. సంధ్యారాణి, కార్యాలయం సిబ్బంది పుష్ప ,వరలక్ష్మి బహదూర్ తదితరులు సహాయకులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలతో అధిక కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలి

- పాడేరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎ.రాము.తెలిపారు.



**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 30:**జాతీయ లోక్ ఆదాలత్ 13 సెప్టెంబర్ 2025, పాడేరు ప్రధమ శ్రేణి జ్యూడిషల్ కోర్ట్ నందు జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా అధిక కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని పాడేరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, ఏ. రాము తెలిపారు. శనివారం స్థానిక కోర్ట్ ఆవరణంలో పాడేరు, హుకుంపేట, జీ మాడుగుల, పెదబాయిలు, ముంచంగి పుట్టు మండలాల పోలీసు అధికారులు మరియు న్యాయవాదులు తో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమం లో పాడేరు పోలీస్ స్టేషన్ %జ×% దీనభందు , పాడేరు %ూ× + ా%. సురేష్, %+% మాడుగుల %ూ× ా%.షణ్ముఖ రావు, ముంచింగిపుట్టు %ూ× జీ%. రామకృష్ణ, పెదబయలు %ూ× ఖ% రమణ, హుకుంపేట %ూ×ూ%. సూర్యనారాయణ, పాడేరు %ూడ జు, ా× ా% లక్ష్మి న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గున్నారు.

## నిర్మాసితులను కాలనీలకు తరలింపుకు తగిన ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 30:** పోల వరం ప్రాజెక్టు నిర్మాసితులు పునరావాస కాలనీలకు తరలింపుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా భూములు అందించడానికి భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి రంపచోడవరం, చింతూరు డివిజన్ అధికారులు, తాహశీల్దారులు, పోలవరం పరిపాలనాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహంచిరు. రైతులకు ప్రత్యామ్నాయ భూములు సేకరణ, పునరావాసం, పునరేర్పాట్లుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఎన్ని ఎకరాలకు ప్రతిపాదనలు వచ్చాయని అధికారులను ఆరా తీసారు. పునరావాస కాలనీలకు నిర్మాసితులు సందర్శించడానికి పర్యటనా ఏర్పాట్లు చేయాలని అన్నారు. విద్యుత్తు, మంచినీటి సదుపాయాలు సమస్యలు పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. రైతులకు సాగుకు అనుకూలంగా ఉన్న భూములు కేటాయించాలన్నారు. జీలుగు మిల్లి, బుట్టాయ గూడెం, కుక్కనూరు గ్రామాల్లో భూములు సేకరించాలని ఆదేశించారు. ఇందుకూరు పేట గ్రామానికి స్మశాన వాటికకు భూమిని సేకరించాలని చెప్పారు. ఈ సమావేశంలో పోలవరం పరిపాలనాధికారి వి. అభిషేక్, రంపచోడవరం ఐటిడి ఏ పి ఓ కె. సింహచలం, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, చింతూరు పి ఓ అపూర్వ భరత్, ప్రత్యేక ఉప కలెక్టర్ అంబేద్కర్, చింతూరు, రంపచోడ వరం డివిజన్ల పరిధిలో పలువురు తాహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## కురసాల సత్యనారాయణకు ఘన నివాళి

నివాళులు అర్పించిన మండల వైసీపీ నేతలు



కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 30 : ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణకి ఘన నివాళులు అర్పించిన కొయ్యూరు మండల వైసీపీ నేతలు. శనివారం మండలంలోని వైసీపీ నేతలు కురసాల సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, జడ్పిటిసి వార నూకరాజు, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, జల్లి బాబులు, గాడి సత్యనారాయణ, జైతిరాజులమ్మ, ధోని బాబ్జి వనం బాబు,సర్పంచులు ఎంపీటీసీలు నత్తూరు సోమన్న దొర, పొట్టిక శ్రీను, రీమల శ్రీనివాస్,జంపా రాజకుమారి, పొడుగు రత్నం,నేమాని నూకాలమ్మ, గంగాభవాని, గాడిఅచ్చిరాజు,తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

## విధి నిర్వహణ లోనరసింహారావు ఫర్ఫెక్ట్...!

- ఉద్యోగ విరమణ పొందిన మర్రివాడ హెచ్ఎంకు ఘన సన్మానం



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు30:** విధి నిర్వహణలో ఆయన పర్ఫెక్ట్, అందరి దృష్టిలో ఆయన కరెక్ట్' అంటూ ఉద్యోగ విరమణ పొందిన మండలంలోని మర్రివాడ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు బిజె నరసింహారావును ఉద్దేశించి ఎంఈఓలు రాంబాబు, ప్రసాద్, సర్పంచ్ మాదల సత్యవతి, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, పిఆర్టియు నేత వేంపాటి తలుపులు, ఏపీటీఎఫ్ నేత రఘువరన్, ఉపాధ్యాయ సంఘ నేతలు ఆర్. నాగేశ్వరరావు, భరత్, కుంచె మురళి, రమణ, బడుగు రామకృష్ణ, ఫణీంద్ర, వై సింహాచలం, అచ్చిరాజు, లకె సురేష్ తదితరులు కొనియాడారు. శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించిన ఈ ఉద్యోగ విరమణ సన్మానకార్యక్రమంలో సన్మాన గ్రహీత నరసింహారావు మాట్లాడుతూ– తనను ఆదరించిన, అభిమానించిన అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను, తోటి ఉపాధ్యాయులను ఎప్పటికీ మరువలేను అన్నారు. కాగా వక్తలు మాట్లాడుతూ – సన్మాన గ్రహీత నరసింహారావు తన శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, కుటుంబీకులతో హాయిగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 13 వ వార్డులో ఘనంగా అన్నసమారాధన

- పాల్గొన్న కార్పొరేటర్ కెల్లా సునీత సత్య నారాయణ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 30:**
గణపతి ఉత్సవాల్లో భాగంగా జివిఎంసి పదమూడవ వార్డు పరిధి పాండురంగపురం, వెర్నిదుర్గ నగర్ స్థానిక సంఘ సభ్యులు ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం నాడు కమిటీ సభ్యులు పలు ప్రాంతాలలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాలలో ముఖ్య అతిధిగా కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ. పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో సమీప ప్రాంత ప్రజలు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.బాలరాజు, వడిసెల శ్రీను,మాధవ్ సాహు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు నూతన సీఐగా శ్రీనివాస్



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 30:**ప్రస్తుతం విజయనగరం సైబర్ క్రైమ్ సెల్ సీఐగా పనిచేస్తున్న శ్రీనివాస్ కొయ్యూరు నూతన సీఐ గా బదిలీ అయ్యారు. ప్రస్తుతం కొయ్యూరు సీఐగా పనిచేస్తున్న పి. వెంకటరమణ అల్లూరి సీతారామ రాజు జిల్లా సోషల్ మీడియా సైబర్ సెల్ కు బదిలీ కావడంతో శ్రీనివాస్ నూతల సీఐగా నియమితులయ్యారు. కాగా శ్రీనివాస్ గతంలో కొయ్యూరు ట్రైనీ ఎస్ఐ గా పనిచేసి, అటుపై 2008 సం. నుండి 2010 సం. వరకు కొయ్యూరు ఎస్సైగా పనిచేశారు. కాగా నూతన సీఐ గా శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక ర్యాలీ.

- ఆదివాసి గిరిజన సంఘం హుకుంపేట మండల కమిటి
- మజ్జివలసలో గ్రామసబ
- నిర్వహిస్తే అడ్డుకునే తీరుతాం.




**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 30.**హుకుంపేట మండలం బూర్జ పంచాయతీలో నవయుగ కంపెనీ కోసం భుర్జ పంచాయతీ సర్వం జలసమాధి చెయ్యద్దనీ
హుకుంపేట మండలం ప్రధాన రోడ్డులో భారీ ర్యాలి నిర్వహించారు. నవయుగ ప్రైవేటు కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి సర్వేలు రాళ్ళు నిర్మిస్తున్న వారిపై కేసులు పెట్టలి అంటూ నినాదాలు చేశారు
రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భుర్జ పంచాయతీ ఆదివాసీ ప్రజలు హుకుంపేట మండలం కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.
రాష్ట్ర ప్రభుత్వం భుర్జ పంచాయతీ మజ్జి వలస గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి ఆగస్టు 28 తేదీన గ్రామ సభ ఏర్పాటు చెయ్యాలనీ నోటీస్ జారీ చేశారు. భుర్జ పంచాయతీలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణము జరిగితే 14 గ్రామంలో 5 వేల మంది ఆదివాసులు జలసమాధి అవుతున్నారనీ ఆగ్రహంతో పంచాయతీకి చెందిన వందలాది మంది ఆదివాసులు గ్రామసభలో హాజరయ్యారు వందలాది మంది ఆదివాసులు ఆగ్రహాన్ని ప్రభుత్వం గమనించి మజ్జి వలసలో జరగవలసిన గ్రామ సభ తాత్కాలికంగా వాయిదా వేశారు మజ్జి వలసలో గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు తక్షణమే ఆపాలని పంచాయతీ ప్రజలందరూ పాడేరులో అడిషనల్ ఎస్ పి శ్రీ నీరజ్ ఐపీఎస్ తో జరిగిన సమావేశంలో పాల్గొనారు ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర,అనంత గిరి జెడ్పీటీసీ సభ్యులు డి.గంగరాజు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పీ.బలదేవ్ నాయకత్వంలో జరిగిన సమావేశంలో పిర్యాదు చేసారు భుర్జ పంచాయతీలో 14 గ్రామ పరిధిలోని 5 వేల మంది ఆదివాసులు జలసమాధి చేస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఆదివాసీల హక్కులు,చట్టాలు కాపాడాలని శ్రీ నీరజ్ ఐపీఎస్ దృష్టికి తీసుకుని వెళ్ళారు
భుర్జ పంచాయతీలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి నిర్మిస్తున్న సర్వే రాళ్ళు పగలుగొట్టాలని ఆదివాసులకు పిలుపిచ్చారు
ఆదివాసీలకు 5 వ షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగ హక్కులైన పీసా చట్టం, అటవి హక్కుల,1/70 చట్టన్నీ ఉల్లంఘించి ప్రైవేట్ సంస్థలకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి వేల ఎకరాల అటవి, జీరయితి భూములు కేటాయించడాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు
అనంతగిరి మండలంలో పెదకోట, గుజ్జెలి, చిట్టంపాడు ప్రాంతంలో నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జివో 51 రద్దు చేయాలని డిమాండ్ చేశారు
అదానీ,నవయుగ సంస్థకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి అనుమతులు ఇచ్చి గుట్టు చప్పుడు లేకుండా గ్రామంలో సర్వేలు, ముమ్మరం చేసింది మార్కింగ్ రాళ్ళు నిర్మిస్తున్నది తక్షణమే సర్వేలు,మార్కింగ్ రాళ్ళు నిర్మినాలు ఆపాలని డిమాండ్ చేశారు
హుకుంపేటలో జరిగిన భారీ ర్యాలీ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం హుకుంపేట మండల కమిటి కార్యదర్శి టీ.కృష్ణారావు హైడ్రో.పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాటకమిటి కన్వీనర్ మజ్జి సురేష్. భుర్జ ఎంపీటీసీ మజ్జి హరి పోరాటకమిటి సభ్యులు మజ్జి కృష్ణ మూర్తి హుకుంపేట మండల సిపిఎం పార్టీ కార్యదర్శి వి.లక్మన్, గిరిజన సంఘం మండల నాయకులు కె.రామారావు తదితరులు పాల్గొన్నారు

## సీ ఫుడ్ ఎగుమతిదారులతో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్





కార్యదర్శి అవినాష్ జోషి సమావేశం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 30** :కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ కార్యదర్శి అవినాష్ జోషి ఆధ్వర్యం లో శనివారం సీ ఫుడ్ ఎగుమతిదారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో స్ప్రింట్ సంస్థకు చెందిన పవన్ కుమార్, దేవి సీ ఫుడ్స్ ప్రతినిధి జి.ఎస్.రావు, అవంతి సీ ఫుడ్స్ నుంచి సత్యనారాయణ తదితరులు ఎగుమతుల విష యంలో ఎదురవుతున్న సమస్యలను వివరిం చి, ప్రభుత్వ సహకారం కోరారు. సమస్యలను చర్చించి తగు చర్యలు తీసుకుంటామని అవినా ష్ జోషి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సెక్రటరీ చిరంజీవి చౌదరి మాట్లా డుతూ, స్థానిక స్థాయిలో కూడా సీ ఫుడ్ విని యోగాన్ని పెంచేందుకు ఎగుమతిదారులు ముందుకు రావాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జేడీ ఫిషరీస్ పి.లక్ష్మణరావు, ఎంపెడా జేడీ విజయ్‌కుమార్, డీడీ అందర్ ఆలీ, డీడీ ఏపీఎంఐపీ మన్మధరావు, ఎంపెడా అధికారులు, పలువురు సీ ఫుడ్ ఎగుమతిదారులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో స్మార్ట్ కార్డుల పంపిణీ



**పద్మనాభం, పెన్ పవర్, ఆగస్టు 30** :పద్మనాభం మండలం తహశీల్దార్ కే. ఆనంద్ రావు ఆధ్వర్యంలో డిపో నెం.11 వద్ద స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభు త్వ పథకాల సద్వినియోగం జరిగేలా తహశీ ల్దార్ కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రైతులకు, పేదలకు సమయానికి సేవలు అందించడమే తన ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో వీ.ఆర్వో అప్పలరాజు, సంబం ధిత సిబ్బంది పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. స్థానిక ప్రజలు తహశీల్దార్ సేవలను అభినందించారు.

## హుకుంపేట వారపు సంతలో విస్తృతంగా వాహన తనిఖీలు



**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 30**
అల్లూరి జిల్లా హుకుంపేట మండల కేంద్రం స్థానిక కామయ్యపేట జంక్షన్ వద్ద సిఐ సన్యాసినాయుడు ఆదేశాల మేరకు ఎస్సై సూర్యనారాయణ విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఒరిస్సా సరిహద్దు నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయడమే కాకుండా వాహనాలకు సంబంధించి పత్రాలు లేని వాహనాలను గుర్తించి పలు కేసులు నమోదు చేశారు.అలాగే ప్రమాద నివారణలు, మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై ప్రధాన కూడలి వద్ద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాల జోలికి పోయి నేరస్తులు కావద్దని ముఖ్యంగా అసాంఘిక శక్తులకు సహకరించవద్దన్నారు. అలాగే సారా తయారీ విక్రయాలు గంజాయి సాగు రవాణా వలన కలిగే నష్టాలు గురించి వివరించారు. ప్రతి వాహన చోదకుడు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే మీ వాహనాలు మీ పేర్ల మీద ఉండాలని లేనియెడల ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కనుక ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని తెలిపారు.

## చింతపల్లి శాసనసభ నియోజకవర్గం కేంద్రంగా ప్రకటించాలి

### మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షులు ఎం.సోమేశ్ కుమార్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 30:** చింతపల్లి శాసనసభ నియోజకవర్గాన్ని తిరిగి పునరుద్ధరించాలని, ఆ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాన్ని అనుకూల నిర్ణయం తీసుకోవాలని రింతాడ ఉప సర్పంచ్, “మన్యపుత్ర యువజన సంఘం” అధ్యక్షుడు సోమేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. చింతపల్లి శాసనసభ నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చారిత్రకంగా కీలకమైన ప్రాంతంగా ఉన్నా, 2008లో డీలిమిటేషన్ కమిషన్ సిఫారసుల ఆధారంగా ఈ నియోజకవర్గాన్ని రద్దు చేయబడింది. ఈ ప్రాంతం పూర్వం చింతపల్లి, జీకే వీధి కొయ్యూరు, గోలుగొండ మండలాలను కలిపి ఏర్పడిన ప్రాంతం. ఈ నియోజకవర్గం రద్దయిన తర్వాత, 2009 నుండి పాడేరు నియోజకవర్గం పరిధిలో భాగంగా ఉంది. భారతదేశంలో స్వాతంత్ర్య పోరాటంలో భాగమైన అల్లూరి సీతారామరాజు ఆధ్వర్యంలో చింతపల్లి ఒక ప్రముఖ పోరాట కేంద్రంగా నిలిచింది. బ్రిటిష్ పాలనలో కూడా చింతపల్లి రెవెన్యూ తాలూకాగా ఉండేది. చింతపల్లి శాసనసభ నియోజకవర్గాన్ని పునరుద్ధరించడం ద్వారా ఆ ప్రాంతం మరింత అభివృద్ధి చెందడమే కాక, ప్రజల సమర్థన కూడా పొందుతుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా కొత్త ప్రతిపాదికగా ఏర్పడిన ప్రాంతాల్లో పాడేరు, అరకు, జి మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గాలుగా ప్రస్తుత సమీకరణం సరైనదో లేదో ప్రభుత్వం ఆలోచించాలి.”ఇది వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పట్ల దృష్టి పెట్టి, ప్రజల అవసరాలను పరిగణలోకి తీసుకుని, చింతపల్లి ప్రాంతం ప్రజల కోరికను తీర్చే దిశగా ఇది అద్భుతమైన అవకాశమవుతుంది” అని ఆయన అన్నారు. పార్టీలను అతీతంగా, పాత నియోజకవర్గ కేంద్రం అయిన చింతపల్లి ప్రాంతాన్ని తిరిగి శాసనసభ కేంద్రంగా మార్చాలని ఆయనే విజ్ఞప్తి చేశారు.

## జి.మాడుగుల గ్రామంలో భారీ అన్న సమారాధన



**పెన్ పవర్: జి.మాడుగుల:ఆగస్టు (30)** శ్రీ వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఈరోజు జి మాడుగుల గ్రామంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన ముర్రు శ్రీను యువకులు వరుణ్ శ్రీను వెంకటేష్ వినోద్ ప్రసాద్ సంతోష్ బ్రహ్మాజీ సత్తిబాబు శాగూర్ గణేష్ పాల్గొని ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## దోమల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ

● సబ్ యూనిట్ అధికారి బుక్క చిట్టిబాబు




**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 30:-** దోమలను లార్వాదశలోని నియంత్రించేందుకు గంభూషియ చేపలను చెరువులు మరియు పాడుబడ్డ బావుల్లో వేసామని స్థానిక మలేరియా సభ్యులు అధికారి బుక్క చిట్టిబాబు తెలిపారు శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న చెరువులు పాడుబడ్డ బావుల్లో ఈ చేపలను విడిచిపెట్టారు ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ దోమలు చెరువులు పాడుబడ్డ బావుల్లో లార్వాన అభివృద్ధి చేస్తుందన్నారు అధికంగా పెరుగుతుందన్నారు ప్రభుత్వం దోమలను ప్రాథమిక దశలోని నియంత్రించేందుకు గంభూషియ చేపల ను పంపించడం జరిగింది. ఈ చేపలు దోమల లార్వాను ఆహారంగా తీసుకుంటుందని, దీంతో దోమల ఉధృతి తగ్గి దోమల బెడద తగ్గుతుందన్నారు. లంబసింగి, తాజంగి, లోతు గడ్డ, కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గుర్తించిన పాడుబడ్డ బావులు చెరువులు గంభూషియా చేపలు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం టి ఎస్ గుమ్మ యుగంధర్ పాల్గొన్నారు.

## జి మాడుగుల గ్రామంలో ఘనంగా గణేష్ నిమజ్జనం





**పెన్ పవర్ జి మాడుగుల ఆగస్టు 30:** గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఈరోజు జిమాడుగుల గ్రామంలో కోలాటంతో భారీ ఊరేగింపుగా గణేష్ నిమజ్జనం ఉత్సాహంగా జరిగింది అలాగే ఈ యొక్క ఊరేగింపులో పీజీ మాడుగుల గ్రామానికి చెందిన కోలాటం బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు అలాగే లడ్డు వేలం పాట 8100 కి మత్స్యరాస నారాయణమ్మ పాడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మత్సరాస నారాయణరాజు కూడా వెంకట విజయ్ కుమార్ కూడా పిసా మండల ప్రెసిడెంట్ లకే రామకృష్ణ బాలన్న పడాల్ వెంకటప్రసాద్ (చిన్న) దళాయి రాము పాల్గొన్నారు

## పేదల ఆకలి తీర్చడంలో ఎంతో సంతృప్తి

● గణేష్ ఉత్సవాల అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 30. :**దక్షిణ నియోజకవర్గంలో శ్రీ వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న అన్నదా నానికి మాజీ ఎమ్మెల్యే, దక్షణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ హాజ రయ్యారు. సోల్జర్ పేట యూత్ బాయ్స్, స్థాని కులు వాసుపల్లికి ఘన స్వాగతం పలికారు. ముందుగా స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల్లో జరిగే ఇటువంటి అన్నదానాలలో అన్నార్తులు కూడా కడుపు నింపుకుంటున్నారు. మన తెలుగు సంస్కృతి సాంప్రదాయాల పండు గ వేడుకలలో కనిపించని ఎన్నో ఆంత ర్యాలు దాగి ఉంటాయన్నారు. ఆధ్యాత్మికతతో పాటు సేవ కూడా ఉంటుందన్నారు. అటువంటి పేదల కు సేవ చేసే ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం కావడంలో ఎంతో సంతృప్తి నిస్తుందన్నారు కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు గురజాపు రవి, అసోసియేషన్ అధ్యక్షుడు బుడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్, చోడిపిల్లి, నూక రాజు, సిహెచ్ ధనరాజు, లండా నూక రాజు, సి హెచ్ సతీష్, లోకేష్, అమర దేవి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో మహిళలకు పెద్దపీట: కె.కె.రాజు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 30:**వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ మెంబర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజ కవర్గ మహిళా విభాగం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజ కవర్గ సమన్వయకర్త కె.కె రాజు, విశాఖ పార్ల మెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. కె.కె రాజు మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో, నామినేటెడ్ పదవుల్లో ఎక్కువ శాతం మహిళలకు ప్రాధాన్యం కల్పించారని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమంపై కక్షపూరితంగా వ్యవహ రిస్తోందని, అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500, ఉచిత గ్యాస్ సిలిండర్ ఇస్తామని ఇచ్చిన హామీలు నెరవేర లేదని మండిపడ్డారు.రానున్న రోజుల్లో మహిళా విభాగాన్ని సంస్థాగతంగా బలోపేతం చేసి, పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగే లా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, 55వ వార్డు కార్పొరేటర్ కె.వి.యన్ శశికళ, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, జిల్లా అధికార ప్రతినిధి మంచ నాగమల్లీశ్వరి, వార్డు మహిళా అధ్యక్షురాలు, నియోజకవర్గ మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు







**ఎన్ఏడి, పెన్ పవర్, ఆగస్టు 30 :** తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం 52వ వార్డ్, ఓల్డ్ కరస, ఎన్ఏడి కొత్త రోడ్డు నందు ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. సిహెచ్.రమణరావుకి రూ.95వేలు 470లు చేశారు. తదనంతరం కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రైస్ కార్డులను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వై.తిరుమలరావు, చంద్రశేఖర్ మహంతి, రాజు, పాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**బిమిలి పెన్ పవర్, ఆగస్టు 30 :**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నియోజ కవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధప డుతున్న వారికి రూ. 4.62 లక్షలు విలువ చేసే చెక్కులను ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాల యంలో శనివారం అందజేశారు. తాళ్లజ్జుల వెంకట సత్య శ్రీ రామ్మూర్తికి రూ. 2 లక్షలు, కర్రి ఎర్రిబాబుకు రూ. 90 వేలు, మహ్మద్ గౌస్ షరీఫ్ కు రూ. 51 వేలు, అనారోగ్యంతో మృతి చెందిన కోరాడ అప్పలరాజు కుటుంబానికి రూ. 51 వేలు, కడియంశెట్టి అన్నపూర్ణ కుటుంబానికి రూ. 40 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా గంటా పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు గంటా నూకరాజు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, నాగోతి సత్యనారాయణ, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల సమస్యలపై మంత్రి నారా లోకేష్ కి వినతిపత్రం

### విశాఖ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు



**ఎన్ఏడి, పెన్ పవర్, ఆగస్టు 30 :** నాయి బ్రాహ్మణుల సమస్యలపై ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి వినతి పత్రాన్ని విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం మరియు విశాఖ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు ఇచ్చారు. విశాఖ జిల్లా పర్యటనలో ఉన్న ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి నాయి బ్రాహ్మణ సమస్యలపై వినతిపత్రం ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నరవ పైడిరాజు మాట్లాడుతూ మా నాయి బ్రాహ్మణులు చేస్తున్న సెలూన్ షాపులకి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇచ్చినందుకు కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఉచితంగా ఇస్తున్న 200 యూనిట్లు పోయి ఆపై దాటిన కరెంట్ బిల్లును డొమెస్టిక్ బిల్లుగా పరిగణం తీసుకోవాలని మనవి చేశారు. అలాగే ప్రాచీన ఆయుర్వేద వైద్యానికి మూలపురుషుడైన మహర్షి శ్రీ భగవాన్ ధన్వంతరి జయంతిని అక్టోబర్ 22వ తారీఖున ప్రభుత్వము జీవో ఇచ్చి, ప్రభుత్వ కార్యక్రమంగా చేయాలని కోరుకుంటున్నామన్నారు. అలాగే పార్టీ ఎన్నికల మేనిఫెస్టో భాగంగా నాయి బ్రాహ్మణులకు 50 సంవత్సరాలకు ప్రభుత్వం పెన్షన్ ఇప్పించవలసిందిగా ఆశిస్తున్నామని, 50 సంవత్సరాలు దాటిన ఎడల కంటిచూపు మందగించి మా శక్తి సరిపోక కులవృత్తి చేయలేని పరిస్థితి, దయచేసి అర్థం చేసుకుంటారని మనవి చేస్తున్నామన్నారు. అదేవిధంగా కార్పొరేట్ సెలూన్లకి దీటుగా పెట్టుకొనుటకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల సబ్సిడీతో పది లక్షల రూపాయలు బ్యాంకు లోన్ రూపాన ఆర్థిక సాయం చేసి, మమ్మల్ని ప్రోత్సహిస్తారని ఐటీ శాఖ మంత్రి లోకేష్ ని విశాఖ పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు మరియు విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరవ పైడిరాజు కోరారు.

## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో..

### గంజాయి నిర్మూలనలో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 30 :** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్ డివిజన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టే క్రమంలో అనకాపల్లి సబ్-డివిజన్ డిఎస్పీ ఎమ్.శ్రావణి ఆధ్వర్యంలో కె.కోటపాడు సీఐ పైడపునాయుడు, చీడికాడ ఎస్సై బి.సతీష్ సారథ్యంలో 15 మంది ఎస్సైలు మరియు 100 మంది సిబ్బందితో కలిసి 2025 అక్టోబర్ 30న ఉదయం తెల్లవారుజామున 4 నుండి 8.గంటల వరకు చీడికాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైలపూడి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది.

ఈ ఆపరేషన్లో రికార్డులు లేని 13 మోటార్ సైకిళ్లు, 1 ఆటో, 2 కార్లు స్వాధీనం చేసామని, బైలపూడి గ్రామంలో గంజాయి కేసుల్లో ఇప్పటివరకు 38 మంది సస్పెక్ట్ షీట్ హెూల్డర్లు, మొత్తం 92 మంది నిందితులు ఉన్నారన్నారు. వారిపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతివారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఈ గ్రామానికి చెందిన 11 మంది వ్యక్తులకు గత ఏడాది కాలంలో గంజాయి కేసుల్లో 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా విధించబడింది. అదనంగా ఇద్దరు పై ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ చేపట్టబడిందన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రావణి సస్పెక్ట్ షీట్ హెూల్డర్లతో పాటు గ్రామస్తులకు స్పష్టంగా హెచ్చరిక జారీ చేశారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి రవాణా లేదా విక్రయానికి పాల్పడిన వారిపై ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు విధిస్తామని తెలిపారు.



# కోర్టు కానిస్టేబుల్స్, సిఎంఎస్ సిబ్బందితో జిల్లా ఎస్పీ సమీక్షా సమావేశం





● కేసుల్లో కన్విక్షన్ శాతం పెరగాలి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 30:** అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోర్టు కానిస్టేబుల్స్, సిఎంఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, సమన్లు, నాన్-బెయిలబుల్ వారెంట్లు, పిటి కేసులు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా మరియు విశాఖపట్నంలో వివిధ కోర్టులలో ఉన్న కేసులను వేగవంతంగా ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలని, సాక్షులకు సమయానుసారం బ్రీఫింగ్ ఇవ్వాలన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా, నిందితులకు శిక్షలు విధింపబడేలా కోర్టు విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మరియు కోర్టు సిబ్బందితో సమన్వయం పెంచి, సాక్షులు ఎటువంటి ఒత్తిడులకు లేదా ప్రలోభాలకు లోనుకాకుండా సమయానికి కోర్టులో హాజరు కావడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రాబోయే సెప్టెంబర్ 13, 2025న జరగబోయే లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్విక్షన్ శాతం పెంపులో కోర్టు కానిస్టేబుల్స్ కీలకపాత్ర పోషిస్తున్నారు. స్టేషన్ స్థాయిలో కోర్టు సంబంధిత సమస్యలను నేరుగా విని పరిష్కరించేందుకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, కోర్టు కేలండర్ ద్వారా కేసుల పురోగతిని నిరంతరం అధికారులకు తెలియజేయాలని, సమన్లు మరియు నాన్ బెయిలబుల్ వారెంట్లు అమలు చేయాలన్నారు. దర్యాప్తులో ఎక్కడా అలసత్వం చోటు చేసుకోరాదని, ఈ ఏడాదిలో ఇప్పటివరకు 39 మంది నిందితులకు శిక్షలు విధింపబడడం, కోర్టు కానిస్టేబుల్స్ మరియు సిఎంఎస్ సిబ్బంది కృషికి నిదర్శనమని, కృషి చేసిన వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మోహనరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ లక్ష్మణమూర్తి, సిఎంఎస్ ఎస్ఐ రమణయ్య, కోర్టు కానిస్టేబుల్స్ మరియు సీఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఏఆర్ఎస్ఐ, ఏఎస్ఐలకు ఘన వీడ్కోలు

మీ సేవలు చిరస్మరణీయమన్న జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు





**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 30 :** జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఏఆర్ఎస్ఐ ఎం.వీర్రాజు, ఏఎస్ఐ ఆర్.పైడితల్లి అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన సందర్భంగా, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తరపున ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ వీడ్కోలుకు ఇరువురు కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు, సహచరులు పాల్గొని వారు చేసిన విశేష సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు మాట్లాడుతూ వీర్రాజు 43 మరియు పైడితల్లి 35 సంవత్సరాల సుదీర్ఘ పోలీస్ సేవలో చూపిన అంకితభావం, నిబద్ధత, పట్టుదల పోలీసు శాఖకు ఆదర్శంగా నిలిచాయి. ప్రజలకు సేవ చేయడంలో మీరు చూపిన తపన ప్రతి పోలీసు సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. పదవీ విరమణ అనంతరం మీరు ఆరోగ్యంగా, కుటుంబంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నాం. రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమయానికి అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన వీరిరువురు మాట్లాడుతూ ఇంత ఘనంగా వీడ్కోలు పలకడం, సేవలను గుర్తించి సత్కరించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని, ఈ సంఘటన మా జీవితంలో మరపురాని ఘట్టంగా నిలిచిపోతుందని భావోద్వేగంతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఏవో సి.హెచ్.తిలక్ బాబు, సీఐలు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, మన్మథరావు, ఎస్పై రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ అప్పలరాజు, పోలీసు అధికారులు, పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 30 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 30 :** కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి అవినాష్ జోషి ఐఏఎస్ సింహాచలంలో శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. ఆయన ప్రభుత్వ, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వశాఖ కార్యదర్శి అవినాష్ జోషికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు స్వాగతం పలికారు. ముందుగా, ఆలయ సంప్రదాయం ప్రకారం, ఆయన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, అనంతరం స్వామివారి దర్శనం చేసుకున్నారు. ?దర్శనానంతరం, ఆలయ వేద పండితులు జోషికి వేద ఆశీర్వచనమిచ్చి, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. సందర్శన పట్ల అవినాష్ జోషి సంతృప్తి వ్యక్తం చేశారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు దంపతులు



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 30 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో శనివారం ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు దంపతులు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న గణబాబు దంపతులకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం పూర్తయ్యాక, ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దంపతులను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలను అందజేశారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న జనసేన పార్టీ ఎమ్మెల్యే పంతం నానాజీ





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 30 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ ఎమ్మెల్యే పంతం నానాజీ శనివారం స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి కే.తిరుమలేశ్వరరావు స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తం ఆలింగనము, తదుపరి స్వామివారి దర్శనము, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి శేష వస్త్రముతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు. వీరితో పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు పీఆర్ఓ నాయుడు తదితరులు ఉన్నారు.

## గణనాధుని సేవలో ప్రసంగి సత్యవతి వాసు దంపతులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 30:** తూర్పు నియోజకవర్గం 13వ వార్డు వినాయక చవితి సందర్భంగా వార్డులో గల పలు వినాయక చవితి మండపాలుకు తన వంతు సహాయ సహకారాలు పలు అన్న సమారాధన కార్యక్రమాలకు సహకారాలు అందిస్తున్నామని వైసిపి సీనియర్ నాయకులు ప్రసంగి వాసు సత్యవతి దంపతులు తెలియజేశారు.

## నేత్రపర్వంగా శ్రీ స్వామివారి సహస్రనామార్చన





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 30 :** నమో నరసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం, శ్రీ వరాహాలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.ద

## ఆర్జిత సేవల్లో భాగంగా శ్రీ స్వామివారి గరుడ సేవ



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 30 :** దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం అందు శ్రీ స్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## వరద తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**అమలాపురం. పెన్ పవర్ ఆగస్టు 30:** ఆగస్టు 30: గోదావరి వరద ప్రభావం తగ్గేవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని డిఆర్ఓ కొత్త మాధవి అధికారులను ఆదేశించారు. శనివారం ముమ్మిడివరం మండలంలో గోదావరి ఉధృతి వరద ప్రభావ పరిస్థితుల పట్ల ఆమె అధికారులకు దిశా నిర్దేశం చేశారు.గోదావరి తాజా వరద పరిస్థితుల నేపథ్యం లో వరద హెచ్చరికలకు అనుగుణంగా గోదావరి వరద ప్రభావం తగ్గే వరకు అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వరద తాజా పరిస్థితి, సహాయ కార్యక్రమాలు పట్ల రెవిన్యూ విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, విషరీష్, ఐసిడియస్,తదితర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ముంపు బారిన పడే ప్రాంతాలలో, త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 8,9 నెలల గర్భిణీ స్త్రీలను సమీప పిహెచ్సీ, సిహెచ్సిలకు తరలించాలని, ఒక్క గర్భిణీ కూడా ఇంటి వద్ద ఉండకుండా మరొకసారి పరిశీలన చేసుకోవాలన్నారు. ముంపు ప్రాంతాల్లో పిల్లలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా నివాస ప్రాంతాల్లో పర్య టించి ముంపు బాధితులకు అండగా భరోసాగా నిలవాల న్నారు బోట్లు లైఫ్ జాకెట్సు, వంటి జాగ్రత్తలతో సహాయక చర్యలకు సన్నద్ధం కావాలన్నారు. గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచాలని మత్యశాఖ అధికారులు ఆదేశించారు. గోదావరి నదీపరీవాహక ప్రాంతాలలోని లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోట్లు, మోటరు బోట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలుపట్టడం,స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయ రాదని సూచించారు. ఇప్పటికే మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను ఆయా నివాస ప్రాంతాల రేషన్ దుకా ణాలలో నిల్వ లు ఉంచడం జరిగిందన్నారు.ప్రజలు ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా, సమస్యను కంట్రోల్ రూమ్ దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందించడం జరుగు తుందని డిఆర్ఓ స్పష్టం చేశారు. తాసిల్దార్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న కేసులు పరిష్కరించేందుకు కృషి చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 30:** శనివారం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత రాజమహేంద్రవరంలో విధులు నిర్వహిస్తున్న న్యాయమూర్తులు అందరితో జిల్లా కోర్టు ఛాంబర్ లో సమావేశము నిర్వహించారు. సెప్టెంబర్ 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ నందు ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్ని న్యాయస్థానాలలో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అదనపు జిల్లా న్యాయ స్థానాలలో మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసులను పరిష్కరించి బాధితులకు పరిహారం అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. వీటితో పాటు భూ వివాదాలు, ఆస్తి వివాదాలు, రెవెన్యూ కేసులు, మునిసిపాలిటీ కేసులు, రాజీ పడదగిన అన్ని ఇతర కేసులను పరిష్కరించేందుకు పలు సూచనలు చేశారు. అనంతరం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సజేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీ లక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని విధులు నిర్వహిస్తున్న ఇతర న్యాయమూర్తులతో సమావేశము నిర్వహించారు. సెప్టెంబర్ 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

## గణపతి లడ్డూ దక్కించుకున్న చైర్ పర్సన్ రాణి.



**మండపేట. పెన్ పవర్. ఆగస్టు 30 :** మండపేట పట్టణం మున్సిపల్ కార్యాలయంలో నెలకొల్పిన శ్రీ వరసిద్ధి వినాయకుని చేతిలో పూజలు అందుకున్న లడ్డు ను శనివారం పాట నిర్వహించారు. కార్యాలయం పనివేళలు అనంతరం కార్యక్రమం నిర్వహించారు.మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి భక్తి పూర్వకంగా వేలం పాటలో పాల్గొని రూ. 5,900 లకు లడ్డును దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టర్లు కట్టుమేను రామకృష్ణ,కర్రి సత్తిబాబు,శిరంగు ఈశ్వరరావు,మున్సిపల్ సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు గోదావరి జిల్లా కోర్టులో ఈ-సేవా కేంద్రం ప్రారంభం






- జిల్లా న్యాయవ్యవస్థలో న్యాయ సేవలకు సులభతరం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 30:** తూర్పు గోదావరి జిల్లా కోర్టు ఆవరణలో "ఈ-సేవా కేంద్రం" శనివారం సాయంత్రం జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ ఈ సేవా కేంద్రం ద్వారా పౌరులు కోర్ట్ సేవలను మరింత సులభంగా పొందగలరని తెలిపారు. అదే విధంగా న్యాయవాదులు వారి వృత్తిలో సమర్థతను పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ-సేవా కేంద్రం జిల్లా కోర్టుల ఈ-కోర్ట్ ప్రాజెక్ట్ ఫేజ్-%×××%, లెవల్-1 కింద ఏర్పాటు చేయబడిందని పేర్కొన్నారు. కేంద్రం ద్వారా న్యాయవాదులు, కక్షీదారులు, పౌరులు తమ కేసుల యొక్క స్థితి, తీర్పులు, ఆదేశాల కాపీలు, ఈ-ఫైలింగ్ వంటి కోర్ట్ సంబంధిత సేవలను ఒకే చోట సులభంగా పొందగలరన్నారు. అందువల్ల అందరికీ న్యాయం అందుబాటులోకి రావడం మరింత సులభమవుతుందని గంధం సునీత తెలియ చేశారు. ప్రతి కేంద్ర నిర్మాణానికి రూ. 2,37,890 ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాలు ప్రజలకు న్యాయ సేవలను సమగ్రంగా అందించడంలో, అలాగే న్యాయ వ్యవస్థలో సమయాన్ని ఆదా చేయడంలో కీలకంగా ఉంటాయన్నారు. ప్రజలకు న్యాయం అందించే హక్కును బలోపేతం చేయడం, న్యాయ సేవలను మరింత సమర్థవంతంగా అందించడం ఈ కేంద్రం ముఖ్య లక్ష్యాలుగా ఆమె పేర్కొన్నారు. ఈ-సేవా కేంద్రాలు ఈ క్రింది సేవలను అందిస్తాయని అన్నారు. కేసు స్థితి, తదుపరి విచారణ తేది, ఇతర వివరాలను అందించటం, ఈ-కోర్టుల మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేయడంలో ప్రచారం గురించి తెలుసుకోవచ్చని చెప్పారు. సెలవులలో ఉన్న న్యాయమూర్తుల గురించి వివరాలను అందించటం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, హైకోర్టు న్యాయ సేవల కమిటీ, సుప్రీంకోర్టు న్యాయ సేవల కమిటీ నుండి ఉచిత న్యాయ సేవలను ఎలా పొందాలో ప్రజలకు మార్గనిర్దేశం చేయడం జరుగుతుందని తెలియజేశారు. నిర్దిష్ట కోర్టు స్థానం, దాని జాబితా, కేసు విచారణకు స్వీకరించబడిందా లేదా అనే దాని కేసుల గురించి వివరాలను అందించటం, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు విచారణను ఎలా ఏర్పాటు చేయాలో, ఎలా నిర్వహించాలో విషయాలు వివరించటం జరుగుతుందని పేర్కొన్నారు. న్యాయపరమైన ఆదేశాలు లేదా తీర్పుల సాఫ్ట్ కాపీలను ఇ-మెయిల్, వాట్సాప్ లేదా అందుబాటులో ఉన్న ఏదైన ఇతర వివరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.మాధురి, 10వ అదనపు జిల్లా జడ్జి ఎస్.ఉమా సునంద, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కే.జానీ భాష, 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్ బాబు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రెడ్డి ప్రసన్న , 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఏసీబీ కోర్టు జడ్జి ఎల్.వేంకటేశ్వరరావు, ఇతర న్యాయ మూర్తులు, కోర్టు అధికారులు, న్యాయవాదులు, పౌరులు తదితరులు పాల్గొన్నారు.

## మారేడుబాక అగ్నిమాపక కేంద్రం శంఖుస్థాపన.



**మండపేట. పెన్ పవర్. ఆగస్టు 30 :** మండపేట మండలం మారేడుబాక గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.06 కోట్ల నిధులతో అగ్నిమాపక కేంద్రం నూతన భవనం ను ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శంఖుస్థాపన చేశారు. కాంపౌండ్వాలు అప్రోచ్ రోడ్డు నిర్మాణంకు శనివారం అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు మచ్చా నాగు, పసలపూడి శ్రీను, గంగరాజు, అగ్నిమాపక అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మందేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా తైలాభిషేకములు



**కొత్తపేట,పెన్ పవర్, ఆగస్టు 30:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలోని శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం తైలాభిషేకములు ఘనంగా నిర్వహించారు. ఆలయ వాతావరణం భక్తి శ్రద్ధలతో కళకళలాడగా, స్వామి వారికి అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య తైలాభిషేక సేవలను నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు విరాళాల రూపంలో స్వామివారికి విరాళం సమర్పణలు చేశారు. తైలాభిషేకముల ద్వారా 1లక్ష17వేల760 రూపాయలు, అన్నప్రసాదం విరాళాలుగా 42వేల40 రూపాయలు సమకూరగా, మొత్తం వెరసి 1లక్ష59వేల800రూపాయలు ఆదాయం ఆలయానికి లభించిందని. దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి,సహాయక కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు.ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగిపోయి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకటాక్షాలు పొందారు.




## గణపతి మండపాలు, అన్న సమారాధన కార్యక్రమాలకు కంబాల విరాళాలు



**గోకవరం, పెన్ పవర్,ఆగస్టు 30:** వినాయక చవితి సందర్భంగా జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాలకు, వినాయక చవితి మహోత్సవాలు పురస్కరించుకొని నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమాలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు శనివారం విరాళాలు అందజేశారు. స్థానిక ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసి గణపతి మండపం వద్ద నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమానికి 25,000 వేలు రూపాయలు విరాళం అందజేశారు. అలాగే స్థానిక కేర్ హాస్పటల్ సమీపంలో ఆచంట బాబీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపానికి 5,000 వేలు రూపాయలు, గోకవరం మండలం కృష్ణుని పాలెం గ్రామంలోని గణపతి మండపాలకు 10,000 వేలు రూపాయలు, కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామంలో చిన్నారులు ఏర్పాటు చేసిన మండపానికి 3,000 వేలు రూపాయలు, దేవిపట్నం మండలం నాగులపల్లి గ్రామంలోని వినాయక మండపానికి 5,000 వేలు రూపాయలు, రాజానగరం మండలం కొత్త వెలుగు బంధ గ్రామంలోని వినాయక చవితి మహోత్సవాలు సందర్భంగా నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమానికి 10,000 వేలు రూపాయలు, మండలంలోని రంప యర్రంపాలెం గ్రామంలో వచ్చే నెల 9వ తేదీన నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమానికి 350 కిలోలు బియ్యం, కొత్తపల్లి గ్రామంలో నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమానికి 300 కిలోలు బియ్యం, వెదురుపాక నిర్వహించే అన్న సమారాధనకు 200 కిలోల బియ్యం, స్థానిక రామన్న దొర వీధిలోని వినాయక మండపానికి 10,000 వేలు రూపాయలు అలాగే మండలంలోని గంగంపాలెం గ్రామం కాలనీలో ఏర్పాటు చేసిన మండపానికి 5,000 వేలు రూపాయలు, అల్లూరి సీతారామరాజు జిల్లా రాజోమంగి మండలం చెరుకుపాలెం గ్రామంలోని వినాయక మండపానికి 3,000 వేలు రూపాయలు విరాళం అందజేశారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంకల్పంతో తన వద్దకు సహాయ కోసం వచ్చే వారికి కంబాల శ్రీనివాసరావు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పసల గణేష్, దేశాల నరేష్, ప్రగఢ ప్రభ, మంగరాతి పద్దరాజు, మళ్ల అది శేషు, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, మందపాటి సతీష్, పోతుల బుల్లబ్బాయి, ఆయా వినాయక మండపాల కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిభావంతో నిమజ్జనాలు జరుపుకోవాలి



**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 30 :** గణేశ విగ్రహ నిమజ్జనాల సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు జరగకుండా ఉండేందుకు ముందస్తు హెచ్చరికగా ఎస్సై విఎన్వి పవన్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని గోకవరం, కొత్తపల్లి, తంటికొండ గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వినాయక మండప కమిటీలకు తగు సూచనలు చేసారు.నిమజ్జన సంధర్భంగా కుల, మత విభేదాలు, అల్లర్లుకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భక్తిభావంతో, సామరస్యంతో ఆహ్లాదకర వాతావరణంలో నిమజ్జనాలు చేసుకోవాలని తెలిపారు.